తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
09 జూలై 2026
పేజీలు : 8

# ఆదర్శ నేతకు.. అశ్రు నివాళులు

- స్వగ్రామం బ్రాహ్మణపల్లిలో మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డి అంత్యక్రియలు
- ప్రభుత్వ లాచనాలతో దహన సంస్కారం
- నివాళులు అర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ





**బీబీనగర్ (జనంసాక్షి):**
భువనగిరి నియోజకవర్గానికి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి, నీతి, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి తన జీవితాన్ని నిరాడంబరంగా గడిపి నేటి తరానికి ఆదర్శంగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి అంత్యక్రియలు తన స్వగ్రామమైన బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో బుధవారం అశ్రు నయనాల మధ్య జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి1978,1983 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన నరసింహారెడ్డికి ఉమ్మడి రాష్ట్రంలోని సీనియర్ నేతలతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. నరసింహారెడ్డి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ లు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నరసింహారెడ్డి అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. దీంతో ప్రభుత్వ అధికారులు అంత్యక్రియల ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పోలీసు బృందం గాలిలో తుపాకీలను పేల్చి నరసింహారెడ్డికి గౌరవ వందనం సమర్పించారు.





నివాళులు అర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు: నరసింహారెడ్డి మృతదేహానికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవులు నివాళులు అర్పించారు. అలాగే మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్, మాజీ ఎంపీపీలు గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, ఎరుకల సుధాకర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, డిసిసి జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జాంగిర్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా సంఘాల నాయకులు అంతక్రియలో పాల్గొని నివాళులు అర్పించారు.



## ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు తొలగకుండా
# అప్రమత్తంగా పనిచేయాలి

**పోచంపల్లి పట్టణ, మండల బీఎల్ఏలతో**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష**

**భూదాన్ పోచంపల్లి, జూలై 8 (జనంసాక్షి):**
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై పోచంపల్లి పట్టణంలో మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పట్టణ, మండల బీఎల్ఏలు, కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి బూత్‌లో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్ఏలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పుల ప్రక్రియలో ప్రజలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదలకు ముందే ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకులు పాక మల్లేష్ యాదవ్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మర్రిగూడలో నిధుల లెక్కలపై ఆర్టీఐ అస్త్రం

- మూడేళ్ల నిధులు, బిల్లులు, వోచర్లపై పూర్తి సమాచారం కోరిన దరఖాస్తుదారు
- ఎంపీడీవో కార్యాలయం సమాధానంపై సర్వత్రా ఆసక్తి.. ఎన్నికల ఖర్చుల నుంచి అభివృద్ధి పనుల వరకు పారదర్శకతపై ప్రశ్నలు

**మర్రిగూడ, జులై 8,( జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలో గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ నిధుల వినియోగంపై సమగ్ర సమాచారం కోరుతూ సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దాఖలైన దరఖాస్తు స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీసింది. 2023 జనవరి 1 నుంచి ఇప్పటి వరకు విడుదలైన వివిధ ప్రభుత్వ నిధులు, వాటి వినియోగం, బిల్లులు, వోచర్లు, పరిపాలనా అనుమతులు, గ్రామాల వారీ ఖర్చుల వివరాలను కోరడం ద్వారా మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై పూర్తి స్పష్టత తీసుకురావాలనే ప్రయత్నంగా ఈ దరఖాస్తును పలువురు అభివర్ణిస్తున్నారు.దరఖాస్తులో 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్స్, జిల్లా పరిషత్ నిధులతో పాటు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహ సర్వే, ప్రజాపాలన గ్రామ సభలు, వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన నిధుల వినియోగంపై పూర్తి రికార్డులు కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ముఖ్యంగా గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో బూత్‌లలో విధులు నిర్వహించిన సిబ్బందికి టిఫిన్, భోజనం, టీ, తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ఎంత నిధులు మంజూరు చేసింది? వాస్తవంగా ఎంత ఖర్చు చేశారు? బూత్‌ల వారీగా ఎంత మొత్తం విడుదలైంది? అనే అంశాలపై ప్రజల్లో చర్చ సాగుతోంది. ఈ ఖర్చులకు సంబంధించిన బిల్లులు, వోచర్లు, అధికారిక రికార్డులు బహిర్గతమైతేనే వాస్తవ పరిస్థితిపై స్పష్టత వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
అదేవిధంగా అభివృద్ధి పనులకు సంబంధించిన పరిపాలనా అనుమతులు, అంచనాలు, కాంట్రాక్టర్లకు చేసిన చెల్లింపులు, మిగిలిన నిధులు, పనుల అమలు స్థితి వంటి అంశాలు కూడా ఈ ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రజా ధన వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఎంత మేరకు పాటించబడిందన్న అంశంపై ఈ సమాచారం కీలకంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.
సమాచార హక్కు చట్టం ప్రకారం అధికారులు నిర్దేశిత




గడువులో సమాచారం అందించాల్సి ఉంటుంది. ఆ సమాధానం ద్వారా ప్రజల్లో ఉన్న సందేహాలకు సమాధానం లభిస్తుందా, లేక మరిన్ని ప్రశ్నలకు దారితీస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజాధనం ప్రజలదే. ఆ ధనానికి సంబంధించిన ప్రతి రూపాయి లెక్క ప్రజలకు తెలియాల్సిందే. ఇప్పుడు అందరి చూపు ఆర్టీఐకి అధికారులు ఇచ్చే సమాధానంపైనే ఉంది.

# కల్లూరులో ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**కల్లూరు జూలై 8(జనం సాక్షి)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు మున్సిపాలిటీ పట్టణ మెయిన్ సెంటర్లో మండల , టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ జయంతి వేడుకలలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రముఖులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన యొక్క సేవలను కొనియాడారు. ఎస్ ఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, ప్రజలకు పులిహోర పంపిణీ చేశారు.అనంతరం కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, టౌన్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ కొండూరి కిరణ్ కుమార్, బొల్లం శంకర్ గౌడ్, కిసర మోహన్ రెడ్డి, ఆళ్లకుంట నరసింహారావు, బైర్ల కాంతారావు, డి రవికుమార్, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు షేక్ బాజీ భాయ్, లక్కిరెడ్డి ఏసు రెడ్డి, కర్నాటి అప్పిరెడ్డి, సురేష్ , గురవయ్య,ముచ్చవరం ఉపసర్పంచ్ వై కంటి శ్రీనివాసరావు, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్స్ పెద్ద బోయిన నరసింహారావు, కృష్ణంశెట్టి లక్ష్మీ కొండలు, యాస నాగమణి శ్రీకాంత్, బీరెల్లి మాధవరావు, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, గుండ్ల పుల్లారావు, పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.





# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు

**కామేపల్లి,జూలై 8 (జనంసాక్షి):**
కామేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను పండుగ వాతావరణంలో రంగ రంగ వైభవంగా భారీ ఎత్తున గ్రామ ప్రజలు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలుకేకు కట్ చేసి మిఠాయిలు పంచి బాణాసంచాలతో టపాకులు పేల్చి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అమర్ హై అంటూ నినాదాలతో మండల కేంద్రంలో మారుమోగింది ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు చేసిన ప్రతి ఫలాన్ని ప్రతి సేవలను గుర్తించి వారికి మరువలేనిది అని.ఎప్పటికీ రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఘనత ఆయనకే దక్కుతుందని సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ కొనియాడారు ఈ కార్యక్రమంలో కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్.అర్జున.కొర్ర కృష్ణ. శివ.మాజీ ఎంపీటీసీ సుందరం. సుమన్.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య సీతారాములు.కోర్ర రాములు.రాయల లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ను దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్..

**నల్లగొండ ప్రతినిధి,జులై 8,(జనం సాక్షి):**
ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ ఇంజనీర్లతో తాగునీటి సరఫరాపై సమీక్షించారు.వర్షపాతం తక్కువగా ఉండే పరిస్థితుల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు.ప్రజలకు నిర్ణీత సమయాల్లో తాగునీరు అందించాలని , ఆ సమయాలను ముందుగానే కాలనీ వాసులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా పైపులైన్లలో లీకేజీలు లేకుండా ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షించాలని, లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.ప్రతి వారం తాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. లైనింగ్ పనుల కారణంగా నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా వారం రోజులపాటు పనులను నిలిపివేయాలని, అవసరమైన మేర నీటి నిల్వలు నిండిన తర్వాత తిరిగి పనులు ప్రారంభించుకోవాలని కలెక్టర్ తెలిపారు.తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, ఈఈ నెహ్రూ నాయక్,ఎస్ ఈ నాగేశ్వరరావు, జాన్ నాయక్, మున్సిపల్ ఈ ఈ వెంకటేశ్వర్లు ,డీఈ లు ,ఇంజనీర్లు హాజరయ్యారు.



### వార్డు మెంబర్ల ఫోరం నియోజకవర్గ ఇన్చార్జిగా బొడ్డుపల్లి నిరంజన్

**కొండమల్లేపల్లి, జులై 8 (జనంసాక్షి):**
వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగవెల్లి జ్యోతి ఆదేశాల మేరకు దేవరకొండ నియోజవర్గం వార్డు మెంబర్ల ఫోరం ఇంచార్జిగా మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మడవల్లి వార్డు సభ్యులు బొడ్డుపల్లి నిరంజన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నల్గొండ జిల్లా వార్డు మెంబర్ల ఫోరం జిల్లా ఇంచార్జి నారబత్తుల అనంతా చారి చేతుల మీదుగా బొడ్డుపల్లి నిరంజన్ కు నియామక పత్రం అందజేశారు. అనంతరం దేవరకొండ నియోజకవర్గం వార్డు మెంబర్ల ఫోరం ఇన్చార్జిగా ఎన్నికైన బొడ్డుపల్లి నిరంజన్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో వార్డు మెంబర్ల ఫోరం నియోజకవర్గం ఇన్చార్జిగా అవకాశం కల్పించినందుకు వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో వార్డు మెంబర్ల అభివృద్ధికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వార్డు మెంబర్ల సమిష్టి కృషితో అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### - జూలై 15 వరకు అవకాశం.. నిరుద్యోగ యువత వినియోగించుకోవాలన్న ఎంపీడీఓ సంకీర్త్

**పినపాక, జూలై 08 (జనం సాక్షి):**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ సంకీర్త్ తెలిపారు. బుధవారం అయన ఎంపీడీఓ కార్యాలయంలొ మాట్లాడారు.ఈ శిక్షణల్లో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, బ్యూటీ థెరపిస్ట్, వేర్‌హౌస్ సూపర్‌వైజర్, గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, కంప్యూటర్ హార్డ్‌వేర్ టెక్నీషియన్, మల్టీ స్కిల్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్), జనరల్ డ్యూటీ అసిస్టెంట్, సోలార్ పంప్ టెక్నీషియన్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్ట్‌ఫోలియో మేకప్ ఆర్టిస్ట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజనం, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ కేంద్రాలు భద్రాచలం, ఇల్లందు, అశ్వారావుపేటలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు జూలై 15, 2026లోగా పినపాక ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 79931 02529 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# పకడ్బందీగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల సంఖ్య 1200 దాటితే అక్కడ అదనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఆయా ప్రాంతాల్లో కొత్త పోలింగ్ స్టేషన్ అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ ప్రక్రియలో భాగంగా పేర్ల సవరణ, ప్రదేశాల మార్పు, కొత్త కేంద్రాల ఏర్పాటు అనే మూడు అంశాలపై దృష్టి పెట్టినట్లు వివరించారు.పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించి క్లియర్ కట్ షెడ్యూల్ ఉందని పేర్కొన్నారు.జులై 24న కొత్త కేంద్రాల ప్రతిపాదనలు పంపబడతాయని కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అనుమతి లబించిన పిమ్మట, జులై 31న కొత్త కేంద్రాలతో కూడిన డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సూచనలు, అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిల్లో జరిగే సమావేశాలకు మండల,నియోజక వర్గ స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిదులు హాజరై తమ సూచనలు, అభ్యంతరాలు తెలపాలని కోరారు.రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ప్రేమ్ రాజ్, వివిధ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు,కోట గోపి, స్టాలిన్,ఎండీ అబిద్, చల్లమల్ల నరసింహ,సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, రమేష్ ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ

### జూలై 9, 10 తేదీల్లో మూడు కేంద్రాల్లో నిర్వహణ : డీఆర్‌డీఓ

**విద్యాచందన**



గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక) రూపకల్పన, అమలుపై జిల్లాలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9, 2026న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొత్తగూడెం క్లబ్లో కొత్తగూడెం, ఇల్లందు, వైరా నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, గ్రామ అవసరాల గుర్తింపు, ప్రాధాన్యతల నిర్ణయం, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు డీఆర్‌డీఓ విద్యాచందన తెలిపారు. సంబంధిత నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిర్ణీత తేదీ, సమయానికి ఆయా శిక్షణా కేంద్రాలకు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

## ఏ ఓ ఋషేంద్రమని

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
ఖరీఫ్ సీజన్ కి రైతులకి సరిపడా యూరియా అందుబాటులో ఉన్నదని రైతులు ఎవ్వరు ఇబ్బంది పడవలిసిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి ఋషేంద్రమని అన్నారు. బుధవారం నాడు అలగడప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో యూరియా నిల్వ లని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా యాప్ లో మార్పులు వచ్చాయని 2 ఎకరాల నుండి 5 ఎకరాల పొలం ఉన్నవారు ఒకేసారి 2 దఫాల యూరియా ను, 5 ఎకరాల రైతులు 40%, పైన ఉన్న రైతులు 30% బుక్ చేసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం యూరియా యాప్ ద్వారా 27030 బస్తాల యూరియా బుక్ అయ్యి ఉన్నదని అన్నారు. రైతులు అందరు యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని అన్నారు. మండలం లోని అలగడప,అన్నారం, తుంగపాడ్, తడకమల్ల, మిర్యాలగూడ సహకార సంఘాలలో యూరియా అందుబాటులో ఉన్నదని అన్నారు.



## ప్రధాన రహదారిపై నీటి నిలువ సమస్యను పరిష్కరించండి

### కోదాడ ఖీఆూ కు రేపాల ఉపసర్పంచ్ : తుమ్మ సతీష్ వినతి

**మునగాల జూలై 08 (జనంసాక్షి):**

మునగాల మండల పరిధిలోని మొద్దులచెరువు స్టేజి నుండి మోతె మండలం వరకు ఉన్న ప్రధాన రహదారిపై, రేపాల గ్రామం వద్ద వర్షపు నీరు భారీగా నిలిచిపోతోందని,దీనివల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రేపాల ఉపసర్పంచ్ తుమ్మ సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రేపాల గ్రామంలో నిర్వహించిన అధికారిక పర్యటన కార్యక్రమంలో భాగంగా కోదాడ ఆర్డీఓ ని ఆయన కలిసి, రహదారి సమస్యపై ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపాల గ్రామ ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయే సమస్యపై గతంలో ఎన్నోసార్లు నిరసనలు తెలిపామని, పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎవరూ స్పందించకపోవడం విచారకరమన్నారు. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రహదారిపై నీరు నిల్వ ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని ఆర్డీఓ ని కోరారు. సానుకూలంగా స్పందించిన కోదాడ ఆర్డీఓ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న కోదాడ ఆర్డీఓ దీనిపై సానుకూలంగా స్పందించారు. ఈ నీటి నిల్వ సమస్యను వెంటనే సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, యుద్ధప్రతిపాదికన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఉపసర్పంచ్ కు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ దూదేకుల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ సయ్యద్ బాషా

**సమాజ సేవకు గుర్తింపుగా ఏకగ్రీవ ఎన్నిక**

**ఖమ్మం, (జనంసాక్షి) :**

ఖమ్మం నగరానికి చెందిన షేక్ సయ్యద్ బాషా తెలంగాణ దూదేకుల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ దూదేకుల జేఏసీ రాష్ట్ర స్థాయి సమావేశంలో సభ్యులందరి ఏకాభిప్రాయంతో ఆయనను ఈ కీలక పదవికి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు ఆయనను ఘనంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.




ప్రస్తుతం షేక్ సయ్యద్ బాషా తెలంగాణ నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దూదేకుల యువత విద్య, ఉపాధి, సామాజిక చైతన్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, సంఘ ఐక్యతను బలోపేతం చేయడం వంటి అంశాల్లో ఆయన చురుకుగా పనిచేస్తున్నారు.

సమాజానికి న్యాయమైన హక్కులు, ప్రభుత్వ పరంగా రావాల్సిన అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాలు అందేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంలోనూ ఆయన ముందుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దూదేకుల సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతతో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో నిరంతరం శ్రమిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.

ఆయన సేవా దృక్పథం, నిబద్ధత, నాయకత్వ లక్షణాలను గుర్తించిన జేఏసీ రాష్ట్ర నాయకత్వం వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని అప్పగించడం పట్ల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో దూదేకుల సమాజానికి మరింత గుర్తింపు, అభివృద్ధి, సంక్షేమం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షేక్ సయ్యద్ బాషా మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల సమాజ అభ్యున్నతి, యువత పురోగతి, విద్యా ప్రోత్సాహం, సామాజిక ఐక్యత, ప్రభుత్వ పథకాల సాధన కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దూదేకుల సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

## బుచ్చాల ఎల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

### పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ బర్రె పూజిత

**భువనగిరి, జూలై 8 (జనం సాక్షి)**

భువనగిరి పట్టణంలోని 23వ వార్డుకు చెందిన బుచ్చాల ఎల్లమ్మ అకాల మరణం పట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మృతురాలి నివాసానికి వెళ్లిన వారు ఎల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎల్లమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు బండారు రవివర్ధన్, మాజీ కౌన్సిలర్ బుచ్చాల స్వామి, భూషపాక యాదగిరి, గోపే బాబు, బర్రె క్రాంతి, బుచ్చాల అనిల్ కుమార్, నాగరేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**ఖమ్మం, (జనంసాక్షి) :**



తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మం త్రీటౌన్‌లోని టింబర్ డిపో ఆటో ట్రాలీ రిక్షా వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్‌కు చెందిన సుమారు 100 మంది కార్మికులు సీఐటీయూలో చేరిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సీఐటీయూ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉచిత బస్సు పథకం అమలుతో ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కిస్తీలు, ఫైనాన్స్ చెల్లించలేక పలువురు ఆటోలను విక్రయించే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రతి ఆటో కార్మికుడికి ఏటా రూ.12 వేల జీవనభృతి అందించడంతో పాటు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, కార్మికులకు అనువైన చోట ఆటో అడ్డాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాపిడో, ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ యాప్‌ల ప్రభావంతో ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతింటోందని, ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర స్థాయి రవాణా యాప్‌ను ప్రవేశపెట్టాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య శ్రీను, త్రీటౌన్ కన్వీనర్ మల్లికార్జున్, టీఆర్‌టీడబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు వై. విక్రం, జిల్లా కార్యదర్శి ఉపేందర్, టింబర్ డిపో ఆటో ట్రాలీ రిక్షా డ్రైవర్స్ యూనియన్ నాయకులు సైదులు, బిక్షం, రాజు, సోమయ్యతో పాటు పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

## దుప్పి మాంసం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

కొత్తగూడెం (జనం సాక్షి):



దుప్పి మాంసం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే.సాయి శ్రీ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు...2021 జులై 16 రాత్రి ములకలపల్లి మండలం చాపరాల పల్లి శివారు చెరువు వద్ద ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఏ మల్లికార్జున్ రావు దుప్పి మాంసం తోటి ఉన్న ఇద్దరు వ్యక్తులు తన్నీరు లోకేష్ , పసుపులేటి నాగేంద్రబాబులను విచారించగా చాపరాల పల్లి శివారు చెరువు వద్ద వెళ్లగా దుప్పి మాసంతో కొంతమంది వ్యక్తులు పరారయ్యారని తన్నీరు లోకేష్ పసుపులేటి నాగేంద్రబాబు లను విచారించగా జబ్బారి నాగేశ్వరరావు, తన్నీరు లోకేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వరరావు, మాచినేని నాగేశ్వరరావు, పసుపులేటి నాగేంద్రబాబు, నల్లమోతు రాజేష్ భూక్య శ్రీను, బానోతు బాలాజీ నాయక్, కంచు భూషయ్య లు మాంసంతో కనపడకుండా వెళ్లిపోయారని ఫిర్యాదు చేయగా అప్పటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి. రవి కిరణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. కోర్టులో రామచంద్రపురం కు చెందిన జబ్బారి నాగేశ్వరరావు, కంచు భూషయలకు పై నేరం రుజువు అయినది. వారిద్దరికీ ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు రు.5000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పై వారిలో మిగతా ఏడుగురిపై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసెక్యూషన్ ను ఏ.పి.పి. అనిల్ కుమార్ నిర్వహించారు. ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ ముత్తయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పన లు సహకరించారు

## భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం

**భద్రాచలం జూలై 08 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారం సందర్భంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

## బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గిరిసింహారావు



ఖమ్మం కార్పొరేషన్, జులై 8 ( జనం సాక్షి )

ఆర్టీసీ ఖమ్మం ప్రాంతీయ వైద్యశాలలో సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా డా. గిరి సింహారావు బాధ్యతల స్వీకరించారు.బుధవారం సాయంత్రం వైద్యశాలలో ఆయనకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ మరియు డిపో కమిటీల ఆధ్వర్యంలో స్వాగతం పలికిన పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ జోనల్ వైద్యశాల నుండి బదిలీపై వచ్చిన సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. గిరి సింహారావు తిరిగి ఖమ్మం రీజియన్‌కు చేరుకుని తన విధుల్లో జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా ఖమ్మం రీజియన్ మరియు డిపో కమిటీల ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.?స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం ప్రతినిధులు,కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు.?ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఖమ్మం రీజియన్‌లో కార్మికులకు కుటుంబ సభ్యులకు వైద్య సేవలందించిన గిరిసింహారావు అందరి అభిమానధనుడిగా తిరిగి ఇక్కడికే రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కార్మికుల,సిబ్బంది ఆరోగ్య విషయాల్లో ఆయన ఎల్లప్పుడూ అండగా ఉంటారని,ఆయన రాకతో రీజియన్ లోని సిబ్బందికి మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్, ఉపాధ్యక్షులు వి.రమేష్,ఆర్టీసి శ్రామిక మహిళా రీజియన్ కన్వీనర్ డి సరిత,డిపో అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటయ్య గుగ్గిల రోశయ్య సహాయ కార్యదర్శి గుర్రం రామారావు లు పాల్గొని డాక్టర్ గిరి సింహారావు కు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆయన ధన్యవాదములు తెలిపారు.

**షెడ్యూల్ తెగల నూతన సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ఘన సన్మానం.**

**మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన భద్రాద్రి డిసిసి ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం .**

పినపాక, జూలై 08 (జనం సాక్షి):

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ తెగల నూతన సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత జన అభిమాన నాయకులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు ని ఈరోజు మణుగూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాద్రి డిసిసి ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణిస్తూ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ యర్రా సురేష్, యువజన నాయకులు మార్తా మనోజ్ పాల్గొన్నారు..



# ఆపరేషన్ ముస్కాన్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలి

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి, కరస్పాండెంట్ జులై 8 (జనం సాక్షి)** ఆపరేషన్ ముస్కాన్‌ను సమర్థవంతంగా అమలు చేసి బాల కార్మికత్వ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఎంతమంది బాలలను గుర్తించి రక్షించి, వారి స్వస్థలాలకు సురక్షితంగా పంపించారనే వివరాలను సమీక్షించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన బృందాలు సమన్వయంతో పనిచేయాలని, చేపట్టిన చర్యలు ప్రతిరోజూ ప్రజలకు తెలియజేసే విధంగా పత్రికల్లో ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని వాణిజ్య సంస్థలు, హోటళ్లు, దుకాణాల యజమానులు తమ సంస్థల ముందు "మా వద్ద 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో నియమించము" అనే సందేశంతో నేమ్ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేలా సంబంధిత శాఖలు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల్లో రక్షించబడిన బాలల సంరక్షణ, పునరావాసం కోసం ప్రత్యేక షెల్టర్ హోమ్ ఏర్పాటు దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బాల కార్మికత్వం, బాలల అక్రమ రవాణా, బాలలపై దోపిడీ వంటి ఘటనలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ జయశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు, పోలీసు శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధులు, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ సిబ్బంది, చైల్డ్‌లైన్ సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



## చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి : ఎమ్మెల్యే కుంభం

**బీబీనగర్ (జనంసాక్షి):** పేదల అభ్యున్నతి కోసం గొప్ప సంక్షేమ పథకాలను అమలు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి జీవితాంతం అంకితభావంతో పనిచేసిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఫోటోల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గోలి పింగళ్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పొతనక్ ప్రమోద్ కుమార్, సర్పంచులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బింగి అలివేల శ్రీనివాస్, నాయకులు అక్బర్, నిఖిల్ రెడ్డి, బెండ ప్రవీణ్, వాసుదేవ రెడ్డి, జంగయ్య యాదవ్, మోహిన్, కాసుల రఘు, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, మధు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల ఎన్యూమరేషన్ గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలి:సీపీఎం

**మోత్కూర్ జూలై 8 (జనం సాక్షి)** రాష్ట్రంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల ఎన్యూమరేషన్ గడువును మరో నెలరోజుల పాటు పొడిగించి ఆగస్టు 30 వరకు అవకాశం కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్ఏల సమావేశంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు. అనంతరం బొల్లు యాదగిరి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో ప్రజలు ఎన్యూమరేషన్ ప్రక్రియపై పూర్తిగా దృష్టి సారించలేకపోతున్నారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను సులభంగా నమోదు చేసుకునేలా గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అపోహలను తొలగించి ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత సరళతరం చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కమిషన్ ఎన్యూమరేషన్ గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, గుండు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబ ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి

**హాలియా, జూలై 8 జనం సాక్షి:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి నిడమనూరు మండల రెవెన్యూ అధికారి కృష్ణయ్యఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ప్రతి ఓటరికి నమోదు దరఖాస్తు అందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పూర్తిగా నింపించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అప్పగించేలా సహకరించాలని కోరారు. నిర్దేశిత గడువులో దరఖాస్తులు సమర్పించకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఒకే కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారిని కోరారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, జూలై 8( జనంసాక్షి )** మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బుడిగే లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించగా. వారికి బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 7,500 రూపాయలు, మాజీ సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి 50 కేజీల బియ్యం ని వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపోలు గోపి, వార్డ్ మెంబర్ చిన్న శ్రీశైలం, నాయకులు, కార్యకర్తలు,

## పశువుల అక్రమ రవాణా



**నూతనకల్ జూలై 8(జనంసాక్షి)** మండలంలోని బిక్కుమల్ల చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా ంఖ39ఎఇ6393 నంబరు గల డీసీఎం వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు.తనిఖీలో ఆ వాహనంలో రాజమహేంద్రవరం జిల్లా జగ్గంపేట సంత నుండి హైదరాబాద్ నర్సింగికి అక్రమంగా తరలిస్తున్న 32 పశువులు గుర్తించబడ్డాయి వీటిలో 19 ఆవు దూడలు, 13 ఎద్దు దూడలు ఉన్నాయి పశువులను వెంటనే స్వాధీనం చేసుకొని రాజాపేట గోశాలకు తరలించి సంరక్షణకు అప్పగించామని ఎస్సై నాగరాజు తెలిపారు.

ఈ ఘటనకు సంబంధించి వాహన డ్రైవర్ జి. వెంకటేశ్వరరావు, సహాయకుడు వీరబాబు, వాహన యజమాని శ్రీకాంత్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ జూలై 8 (జనం సాక్షి)** చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ స్మరక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్, రాజీవ్ స్మరక ట్రస్ట్ అడ్వైజర్ నల్ల నర్సింహ, మున్సిపల్ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, ఓబిసి మున్సిపల్ అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదని గోపాల్, మాజీ షాదిఖానా చైర్మన్ ఎండి ఆజాజ్, చాంద్ పాషా, ఐ ఎన్ టి యు సి మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల గణేష్ కుమార్, ఐ ఎన్ టి యు సి మున్సిపల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు సుర్కంటి భగవత్ రెడ్డి, నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన నాయకులు

### బీర్ల ఫౌండేషన్, కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఆర్థిక, నిత్యావసర సాయం

**మోటకొండూరు, జూలై 8 (జనంసాక్షి):**
ఇటీవల జరిగిన లారీ ప్రమాదంలో మరణించిన గంధమల్ల పాండు కుటుంబానికి పలువురు నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న ఆ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ బుధవారం సాయం అందజేశారు. బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితమ్మ సహకారంతో ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అలాగే, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు యేల్లంల సంజీవరెడ్డి తన వంతు ఆర్థిక సాయంగా రూ. 5,000 నగదును బాధిత కుటుంబానికి అందించారు. కష్టకాలంలో ఆదుకున్న నాయకులకు గంధమల్ల పాండు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మాదార్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పడమటి రాంరెడ్డి, ఉప సర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి, సీనియర్ నాయకులు పచ్చిమట్ల మధు గౌడ్, వల్లాల భీమేష్, ఆనంతుల సత్తి రెడ్డి, పచ్చిమట్ల మహేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గంధమల్ల మధు, గంధమల్ల నర్సింహా, గంధమల్ల స్వరూప, మైనారిటీ నాయకురాలు ఎండీ మెహనాజ్, మరియు ఇతర యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సభ్యులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్, చీఫ్ గెస్ట్, తీగల మోహన్ రావు




**తుంగతుర్తి జులై 8 (జనం సాక్షి)**
లయన్స్ క్లబ్ సభ్యులు సేవా దృక్పథాలు అలవర్చుకొని పేద ప్రజలకు సేవలు చేయాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ చీఫ్ గెస్ట్ మోహన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని డిఆర్ ఫంక్షన్ హాల్ లో లైన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా అధ్యక్షులు తల్లాడ పద్మ కేదారి, సెక్రటరీ గుండ గాని రాము గౌడ్, ట్రెజరర్ ఓరుగంటి శ్రీనివాస్, లయన్స్ సభ్యులను శాలువా మెమెంటోళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సరం లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పోలవరపు సంతోష్ ఆధ్వర్యంలో ఎన్నో బృహత్కర సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. అదే రీతిలో ప్రస్తుతం సుమారు 30 మందికి పైగా క్లబ్ సభ్యులను ఏర్పాటు చేసుకొని, ఐకమత్యంతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, రానున్న రోజుల్లో జిల్లాలోనే పేదవారికి అత్యధిక సేవలు ఏర్పాటు చేయాలని కోరారు. క్లబ్ ఆధ్వర్యంలో ఐ క్యాంపు, జనరల్ మెడికల్ క్యాంపు నిర్వహించి పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని కోరారు, తుంగతుర్తి నూతన కమిటీ క్లబ్ ఇన్స్టాలేషన్ పీఎంజేఎఫ్ లైన్ మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో లైన్స్ సభ్యులను, ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన కటకం కావ్య శ్రీ, సమాజ సేవలో కరాట మాస్టర్గా రాణిస్తున్న బొంకూరి అరుణలను గౌరవంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఐ క్యాంపు చైర్మన్ దోసపాటి గోపాల్, స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, పి ఎం జె ఎఫ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోడి సతీష్ కుమార్, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ మదన్ మోహన్ రెడ్డి, జిల్లా సెకండ్ వైస్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం చైర్ పర్సన్ పోలవరపు సంతోష్, లయన్స్ రీజన్ చైర్ పర్సన్ తోట శ్యాంప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు, తుంగతుర్తి, నూతనకల్ ,లైన్స్ క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించనున్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 8 (జనం సాక్షి)**
కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించనున్నారు.



## రైతు భరోసా నిధుల విడుదల: సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**మోటకొండూరు, జులై 8(జనం సాక్షి):-**
రైతును రాజును చేయాలన్న సంకల్పంతో, రైతు భరోసా పథకం కింద ఏకకాలంలో రూ. 9000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు కృతజ్ఞతగా మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఘనంగా సంబరాలు నిర్వహించాయి. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న చిత్రపటాలకు నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులతో పాటు అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళా సంఘం నాయకులు, యూత్ కాంగ్రెస్ ,ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు. వీరితో పాటు ముఖ్య నాయకులు.. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంతం మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, మోటకొండూరు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నెమ్మనీ సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య గౌడ్, సికిందర్ నగర్ సర్పంచ్ పసల ప్రదీప్, ఉపసర్పంచ్ వంగాల లిఖిత మహేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ వీశం వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్ మేడికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పన్నాల బుచ్చిరెడ్డి, సాకంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి సత్తి రెడ్డి, వటూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గువ్వ పరుశు రాములు, మండల నాయకులు గట్టి కొప్పుల మచ్చందర్, బాల్ద సిద్ధులు, భూమండ్ల ఇస్తారీ, మోటి మల్లేష్, కొల్లూరి బుచ్చాలు, బోట్ల నాగులు, మోటే అంజయ్య, అద్దమడుగు నాగరాజు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బోట్ల కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.





## రామన్నపేటలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**రామన్నపేట, జూలై 8 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పండ్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ డిసిసి సెక్రెటరీ కొత్తపల్లి అబ్రహం కుమార్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్, వనం చంద్రశేఖర్, సాల్వేర్ అశోక్, బొడ్డు సాలయ్య, మిర్జా బషీర్ బేక్, జెల్ల వెంకటేశం, గుత్తా నర్సిరెడ్డి, రాయిని రమేష్, మొహమ్మద్ అక్రమ్, గోదాస్ శ్రీమన్నారాయణ, మీర్జా అస్లం బేగ్, మహమ్మద్ రిజ్వాన్, గొలుసుల ప్రసాద్, కొమ్ము నాగరాజు, బండ అంజిరెడ్డి, ఏం మల్లేష్, బి సాయి కుమార్, మహమ్మద్ అజార్, కేశవదాసు ఉదయ్, సాయికుమార్, కక్కిరేణి రవీందర్, చింతల కృష్ణ, గంగాపురం శంకర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బైరబోయిన శోభ, కాలేరు రేఖ, కాలేరు లక్ష్మి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.





సూర్యాపేటలో మాజీ సీఎం డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



## ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి

**వలిగొండ, జూలై 8 (జనం సాక్షి )**
మండలకేంద్రనీలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ రాజశేజర్ రెడ్డి పేద ప్రజలకు ఉచిత వైద్యాసేవలు అందించి ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. పేదలకు ఆయన చేసిన సేవలు చిరస్మరనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బత్తిని సహదేవ, సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి,పోలేపాక జానకి రాములు, మస్కు నర్సింహా, కొండూరు భాస్కర్, జక్క జంగా రెడ్డి, చిలుగురి సత్తి రెడ్డి,పబ్బు సురేందర్,ఎమ్మె లింగ స్వామి, కాసుల వెంకన్న, కొండూరు సాయి, అచ్చయ్య, ఐటీపాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేత వైఎస్సార్:ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, జులై 8 (జనంసాక్షి):** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులతో కలిసి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా అభిమాన ప్రియతమ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని అన్నారు. రైతు, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు. మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజల హృదయాల్లో ఆయనను శాశ్వతంగా నిలిపాయన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం ఉచిత అంబులెన్సు వాహన సౌకర్యం 108, 104 వంటి గొప్ప పథకాలు అమలు చేసి ప్రతీ ఒక్కరి గుండెల్లో శాశ్వితంగా నిలిచిపోయారు అని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, యేకుల రాజారావు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్సి విభాగం, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి, నీలం శ్రీనివాస్ యాదవ్, రామావత్ లాలునాయక్, యువనేత షేక్ ఫయాజ్, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మోటకొండూరులో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**మోటకొండూరు, జులై 8 (జనం సాక్షి):** మోటకొండూరు మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మోటకొండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుగ్గ కొమురయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ చేసిన సేవలను స్మరించుకున్నారు. రైతుల కోసం జలయజ్ఞం, రైతు రుణమాఫీ, పేదల కోసం రెండు రూపాయలకు కిలో బియ్యం, ఆరోగ్యశ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహనీయ నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంతనీ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, మోటకొండూరు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నెమ్మనీ సుబ్రహ్మణ్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరని రఘునాథరాజు, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య గౌడ్, సికిందర్ నగర్ సర్పంచ్ పసల ప్రదీప్, ఉపసర్పంచ్ వంగాల లిఖిత మహేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ వీశం వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్, మేడికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పన్నాల బుచ్చిరెడ్డి, సాకంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి సత్తి రెడ్డి, వటూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గువ్వ పరుశురాములు, మండల నాయకులు గట్టి కొప్పుల మచ్చందర్, బాల్ద సిద్దులు, భూమండ్ల ఇస్తారీ, మోటి మల్లేష్, కొల్లూరి బుచ్చాలు, బోట్ల నాగులు, మోటే అంజయ్య, అద్దమడుగు నాగరాజు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బోట్ల కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి విద్య విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**కోదాడ( జనంసాక్షి):** కోదాడ పరిసర ప్రాంత కళాశాలల లోని వృత్తివిద్యా కోర్సులు చదివి ఉత్తీర్ణులైన 2023,, 2024, 2025 ,2026 బ్యాచ్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగానల్లగొండ పట్టణంలోని కె.పి.ఎం. ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అప్రెంటిస్ షిప్ - కమ్- జాబ్ మేళా ఈనెల 14న నిర్వహించడం జరుగుతుంది. వృత్తి విద్య కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హాజరై అప్రెంటిస్ షిప్ నందు , వివిధ రకాల ఉద్యోగాలలో సెలెక్ట్ అయిన వారికి నెలకి 9600/-నుండి ఇంకా ఆకర్షణీయమైన జీతం లభిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళా వివరాల కోసం కళాశాలలోని వృత్తి విద్యా కోర్స్ లెక్చరర్ జి.యాదగిరి 9949294976 ని సంప్రదించాలని ఆయన అన్నారు.



# నిరుపేద చేనేత కార్మికుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసిన బోధి ధర్మ యోగ బృందం

## గుంటి శ్రీనివాస్ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి

**భూదాన్ పోచంపల్లి, జూలై 8 (జనంసాక్షి):** బోధి ధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు గుంటి శ్రీనివాస్ ఈ నెల 6వ తేదీన అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి బుధవారం నిత్యావసర సరుకులను అందజేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను గుర్తించి బోధి ధర్మ యోగ బృందం ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గుంటి శ్రీనివాస్ అకాల మరణంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన కుటుంబాన్ని దాతలు, సేవాభావం కలిగిన ప్రజలు ముందుకు వచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోధి ధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి సాధారణ ప్రసవం నిర్వహించిన నేరేడుచర్ల పీహెచ్‌సీ వైద్యులు.తల్లీ బిడ్డ క్షేమం..

**నేరేడుచర్ల, జూలై 8 (జనంసాక్షి) :** 24 గంటల వైద్య సేవలతో నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మరోసారి తమ బాధ్యతను నిరూపించుకున్నారు. బుధవారం అర్ధరాత్రి పాలకవీడు మండలం శూన్యం పహాడ్ గ్రామానికి చెందిన సుజాత భర్త సైదా నాయక్‌తో కలిసి పురిటి నొప్పులతో రాత్రి 1 గంటకు పీహెచ్‌సీకి చేరుకుంది. ఇది ఆమె రెండో కాన్పు.విధుల్లో ఉన్న నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ వెంటనే విషయాన్ని వైద్యాధికారి డా. పున్న నాగినికి తెలియజేశారు.సమాచారం అందిన వెంటనే ఆసుపత్రికి చేరుకున్న డాక్టర్ నాగిని గర్భిణికి అవసరమైన పరీక్షలు చేసి, రాత్రి 1:55 గంటలకు విజయవంతంగా సాధారణ ప్రసవం చేయించారు. సుజాత 3.5 కిలోల బరువున్న ఆరోగ్యవంతమైన మగబిడ్డకు జన్మనిచ్చింది.ప్రస్తుతం తల్లీ బిడ్డ ఇద్దరూ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వైద్యాధికారి తెలిపారు.అర్ధరాత్రి వేళలోనూ అప్రమత్తంగా స్పందించి ప్రసవం నిర్వహించిన డా. పున్న నాగిని, నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ , సిబ్బంది సేవలను కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.నేరేడుచర్ల పీహెచ్‌సీలో 24 గంటల పాటు నాణ్యమైన మాతా-శిశు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సిబ్బంది తెలిపారు.



# పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సవరణలను వెంటనే నిలిపివేయాలి

## ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి

**చందంపేట, జూలై 8(జనం సాక్షి)** ఏఐటీయూసీ ఉమ్మడి చందంపేట మండల మహాసభ బుధవారం నాగిళ్ల లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, ఉప్పునూతల వెంకటయ్య హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా నూనె రామస్వామి మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలు సాగిస్తున్న దేశంలోని తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీయేనని పేర్కొన్నారు. 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో భారత కార్మికులను ఏకం చేస్తూ ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు.కనీస వేతనాల చట్టం, కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు వంటి అనేక కీలక హక్కులు ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే సాధ్యమయ్యాయని చెప్పారు. అయితే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక నియమావళులుగా మార్చి కార్మికుల హక్కులను బలహీనపరుస్తోందని విమర్శించారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరు వెంకట రాములు, అలమోని మల్లయ్య, సల్వాది సీను, ఐలవోని చంద్రయ్య, వెంకటయ్య, నల్ల శీను, నారీమల్ల అంజమ్మ, సుగుణమ్మ, కిష్ట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల హృదయాలలో నిలిచిన మహానేత వై ఎస్ ఆర్ : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**జనంసాక్షి, మిర్యాలగూడ :** ప్రజల హృదయాలలో చిర స్మరనీయంగా నిలిచిన మహా నాయకుడు వై ఎస్. రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.రాజశేఖర్ రెడ్డి 77 జయంతి సందర్బంగా మిర్యాలగూడ లో బుధవారం నాడు అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కాస్త సుఖలలో భాగస్వామి గా నిలిచి పేద ప్రజల సంక్షేమమే ద్యేయం గా సంక్షేమ పాలనకు సరి కొత్త దిశా నిర్దేశం చేసిన వ్యక్తి వై ఎస్ ఆర్ అని అన్నారు. రైతులు, పేదలు, మహిళలు విద్యార్థుల మరియు వృద్ధుల సంక్షేమం కోసం అనేక పథకాలు పెట్టడం జరిగిందదన్నారు. విద్యార్థుల కు ఫీజు రియంబర్స్ మ్మెంట్, రైతులకు ఉచ్చట కరెంట్, నిరుపేదలకు ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఓటర్ కి ఓటు కల్పించడం మన బాధ్యత.. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్- స ర్

**కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**బత్తుల లక్ష్మారెడ్డి -స ర్**





జనంసాక్షి, మిర్యాలగూడ :

అర్హులైన ప్రతి ఓటర్ కి ఓటు హక్కు కల్పిచాల్సిన బాధ్యత మన అందరిమీద ఉన్నాడని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నాడు మిర్యాలగూడ మండలం లోని ఆలగడప,అవంతిపురం మరియు మిర్యాలగూడ పట్టణం లోని 4 వ వార్డులో జరుగుతున్నా సర్(గ్రా ఎ ఖీ) నిర్వహణ తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సర్ కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్దేషిత సమయానికి పూర్తి చెయ్యాలని అన్నారు. బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ ల తో మాట్లాడి అర్హుడైన ప్రతి ఓటరు కి న్యాయం జరిగేలాగా బాధ్యతయు తంగా విధులు నిర్వహించాలని వారికీ అవసర మైన సలహాలు సూచనలు చేస్తూ సమన్వయం తో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, బి ఎల్ ఓ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కన్నెపల్లిలో మోటర్లు ఆన్ చేసి ఎస్సారెస్పీ ద్వారా రైతులకు నీరు అందించాలని నిరసన ధర్నా చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**నూతనకల్ జూలై 8 (జనంసాక్షి)**

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్ గారి ఆదేశానుసారం నూతనకల్ మండల కేంద్రం లో కన్నెపల్లి వద్ద మోటార్లను ఆన్ చేసి ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలు విడుదల చేయాలని సూర్యాపేట దంతాలపల్లి మెయిన్ రోడ్డు పై బిఆర్ఎస్ శ్రేణులు నిరసన ధర్నా చేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ ఆన్ చేసి గోదావరి నుండి ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు అందించాలని మా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సమస్య లేకుండా కాలేశ్వరం జలాల ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకోవడం జరిగింది ఈ ప్రభుత్వం రైతు పాలిట శాపంగా మారింది అని తీవ్రంగా విమర్శించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ మాజీ పీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న గౌడ్ మాజీ సర్పంచ్ల ఫోరం చైర్మన్ సూడి లింగారెడ్డి వివిధ గ్రామ సర్పంచులు మహేశ్వర మల్లికార్జున గాడుదల లింగరాజు యాదవ్ మాదాసు వెంకన్న కాస నరేందర్ యాదవ్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి జటంగి సరిత కృష్ణ యాదవ్ కోటేష్ నాయక్ బికుమల్ల మాజీ సర్పంచ్ కప్పల రామ్మూర్తి గౌడ్ మండల నాయకులు రేసు వెంకటేశ్వర్లు విజయకుమార్ వేల్పుల చంద్రయ్య యాదవ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండల యువజన నాయకులు విద్యార్థి విభాగ నాయకులు కర్షకులు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి అర్హుని ఓటు జాబితాలో ఉండేలా చూడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత

**- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు**

**- దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్**



**పి.ఏ.పల్లి,జూలై 08(జనంసాక్షి ):**
నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని పి.ఏ.పల్లి మండల కేంద్రం మరియు బాలాజీ నగర్ గ్రామ పంచాయతీ బూత్‌లను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ బుధవారం కాంగ్రెస్ నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, బూత్ లెవల్ ఏజెంట్లు,బూత్ లెవల్ అధికారులు మరియు ఓటర్లతో నేరుగా మాట్లాడి ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా దేవరకొండ శాసన సభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు.

అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఎలపై ఉందని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి,అవసరమైన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో నింపించి సమర్పించాలని సూచించారు.

అనంతరం బూత్‌లలో విధులు నిర్వహిస్తున్న బి ఎల్ ఓ లతో మాట్లాడి ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేస్తున్నారో,ఎదురవుతున్న సమస్యలు ఏమిటో వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా,వేగంగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ల సందేహాలను స్వయంగా నివృత్తి చేస్తూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు**

పి.ఏ.పల్లి మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులు,పేదలు,బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ,,ఉచిత విద్యుత్,జలయజ్ఞం,రైతు సంక్షేమం వంటి ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.

నేడు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సంక్షేమ స్ఫూర్తితో రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత సన్నబియ్యం పంపిణీ,రైతు సంక్షేమం, మహిళా సాధికారత వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెడుతోందని పేర్కొన్నారు.

వైయస్సార్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్యరూపంలో చూపిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.పల్లి తహసీల్దార్ జయశ్రీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పి.ఏ.పల్లి మరియు గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెర్మటి సత్యనారాయణ రెడ్డి,మావిళ్ళ లక్ష్మీనారాయణ, కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్,గుడిపల్లి ఎస్ ఐ నరసింహులు గౌడ్,పి.ఏ.పల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి,అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి,కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వీరబోయిన యల్లయ్య యాదవ్,మాజీ ఎంపీపీలు తేరా సత్యనారాయణ రెడ్డి,వంగాల ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణి ఏ.వి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,పున్ రెడ్డి ధర్మారెడ్డి,బొడ్యా నాయక్,నారాయణ,లచ్చి రెడ్డి,పి.ఏ.పల్లి ఉప సర్పంచ్ కట్టెబోయిన వెంకటయ్య,కొర్ర రాంసింగ్ నాయక్,బాలకృష్ణ చౌహన్,మద్దిమడుగు రామస్వామి,ముత్తయ్య,శంకర్,కృష్ణయ్య,సుధాకర్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, జులై 8 (జనంసాక్షి):**
రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ రిటైల్ ఔట్‌లెట్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఒకేచోట అందుబాటులో ఉండే విధంగా సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్లు సకాలంలో అందించి వారి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ పత్యానాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శివకుమార్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఎంపిడిఓ స్వర్ణలత, సిఈఓ పల్లా తిరుపతిరెడ్డి, ఏఈఓ తులసి, బ్యాంకు మేనేజర్ రజిత, రాజశేఖర్, ప్రభాకర్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపిటిసి ఇస్లావత్ శంకర్ నాయక్, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్,యేకుల రాజారావు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్సి విభాగం, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి, నీలం శ్రీనివాస్ యాదవ్, అశోక్ రెడ్డి, కోపరేటివ్ సొసైటీ పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరు సేవా భావం కలిగిఉండాలి



**మధిర, జూలై 08 (జనంసాక్షి) :**
తాను చివరగా పనిచేసి రిటైర్ అయిన మహాదేవపురం ఉన్నత పాఠశాల చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులు, మిఠాయిలు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదు సమాధానం, గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు ల చేతుల మీదుగా విశ్రాంత ఉద్యోగి బేదంశెట్టి శ్రీనివాస్(బాబా) ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం సాధు సమాధానం మాట్లాడుతూ పదవీ విరమణ పొంది తన స్వగ్రామం ఒంగోలు వెళ్లినప్పటికీ మహదేవపురం చిన్నారులపై ఉన్న అభిమానంతో వారికి కావలసిన నోట్ బుక్స్ పెన్నులు అందించడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. అనంతరం దాత బేదంశెట్టి శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువతరం అంతా సేవాభావాన్ని కలిగి ఉండాలని, స్వార్థాన్ని వీడినట్లయితేనే... మదర్ థెరిసా, అబ్దుల్ కలాంల వంటి మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ సేవా భావంతో ముందుకు సాగాలని కోరారు. అంతే కాక విద్య నేర్పిన గురువులను, పెద్దలను గౌరవిస్తూ వారి బాటలో నడుస్తూ తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేధంశెట్టి శ్రీనివాస్ కుమారులు బేధంశెట్టి సాయికృష్ణ, వినీత్ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# రైతు ఆశీర్వాద ముగింపు సభను విజయవంతం చేయాలి

**మధిర, జూలై 08 (జనంసాక్షి):**
ఈ నెల 10వ తేదీన మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో జగన్నాథపురం క్రాస్ రోడ్ వద్ద నిర్వహించనున్న రైతు ఆశీర్వాద ముగింపు సభను విజయవంతం చేయాలని మధిర పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలపుల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి అంకితమైన ఈ మహాసభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సభకు హాజరయ్యే ప్రజల సౌకర్యార్థం మధిర మండలం నుంచి 180 బస్సులను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యున్నతి, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ ముగింపు సభ కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ఠాత్మకమని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించి సభ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




**సూర్యాపేట (జనంసాక్షి):**
రైతు భరోసా నిధుల విడుదలను స్వాగతిస్తూ జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపిస్తుందని అన్నారు. రైతు చెమటకు విలువ తెలిసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. గతంలో రైతులు పంట పెట్టుబడుల కోసం ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఇప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేలా రైతు భరోసా నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తూ ప్రభుత్వం రైతు కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సే రాష్ట్ర అభివృద్ధికి మూలాధారమనే నమ్మకంతో ప్రతి నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా నిధుల విడుదల, రైతులకు నాణ్యమైన విత్తనాల అందుబాటు, సాగునీటి వసతుల మెరుగుదల, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతును కేవలం ఓటరుగా కాకుండా దేశానికి అన్నదాతగా గౌరవించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతు కుటుంబం బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా మరింత సేవలు అందేలా పనిచేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 8 (జనంసాక్షి)**
అంగన్వాడీ కేంద్రాల ద్వారా మరింత సేవలు అందేలా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు వారీగా సీడీపీఓలు, సూపర్వైజర్లు సమయపాలన పాటిస్తూ అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాల్సిన అన్ని సేవలు అర్హులైన లబ్ధిదారులకు వంద శాతం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రీ-స్కూల్ పిల్లలు సర్వే ప్రకారం ప్రతిరోజూ కేంద్రాలకు హాజరయ్యేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కార్యకలాపాల్లో పారదర్శకతను పాటించాలని తెలిపారు. పోషణ ట్రాకర్, ఎన్హెచ్టీఎస్ యాప్‌లలో లబ్ధిదారుల వివరాలు ఒకే విధంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులను ఎంపీడీఓలు, తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు తమ నెలవారీ టూర్ డైరీలను ప్రతి నెల జిల్లా కార్యాలయానికి తప్పనిసరిగా పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్, సీడీపీఓలు వెంకటరమణ, శైలజ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం

## హైదర్‌పూర్‌లో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం



**భూదాన్ పోచంపల్లి, జూలై 8 (జనం సాక్షి):**
ఆయిల్ పామ్ పంటకు ఉన్న ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రైతులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. బుధవారం మండలంలోని హైదర్‌పూర్ గ్రామంలో కాసాల లక్ష్మి నర్సిరెడ్డి (నల్గొండ గద్దర్) వ్యవసాయ క్షేత్రంలో 3 ఎకరాల్లో ఉద్యాన శాఖ అధికారి మాధవి, మండల వ్యవసాయ అధికారి శైలజ, టీజీ ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ఆయిల్ పామ్ మొక్కలు నాటి సాగుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మొక్కలు, బిందు సేద్య పరికరాలు, యాజమాన్య ఖర్చులు, అంతర పంటల సాగు కోసం కలిపి ఎకరానికి రూ.50,918 వరకు రాయితీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఒకసారి ఈ పంటను నాటితే నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమై సుమారు 30 సంవత్సరాల పాటు నిరంతరాయంగా దిగుబడి లభిస్తుందని వివరించారు. తొలి నాలుగు సంవత్సరాల్లో అంతర పంటలు సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని, అనంతరం ఆయిల్ పామ్ ద్వారా ఎకరానికి సంవత్సరానికి రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు శిరీష, హరీశ్‌తో పాటు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

